క్లుప్తంగా

అంతర్జాతీయ సహకార దినోత్సవం



వేడుకల్లో చైర్మన్, నాయకులు

కథలాపూర్: కథలాపూర్ మండలం సిరికొండ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సహకార జెండాను ఆవిష్కరించారు. సంఘం ఆధ్వర్యంలో రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. కార్యక్రమంలో చైర్మన్ చుక్క దేవరాజం, సీఈవో రాము, నాయకులు పాల్గొన్నారు.

నోట్‌బుక్స్ పంపిణీ



నోట్‌బుక్స్ పంపిణీలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు

మల్లాపూర్: మండలంలోని వేంపల్లి, గొర్రెపల్లి, సిరిపూర్ ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు శనివారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, ఇతర సామగ్రి పంపిణీ చేశారు. సర్పంచ్‌లు భూక్య గోవింద్‌నాయక్, బిట్ల సరోజన, కొంపల్లి సరోజన, నాయకులు బిట్ల నరేష్, నల్ల బాపురెడ్డి, గడ్డం శ్రీధర్‌రెడ్డి, ట్రస్ట్ సభ్యులు ప్రశాంత్, శ్రీనిష్, దీపక్, రాజేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రాయికల్‌లో..

రాయికల్: రాయికల్ పట్టణానికి చెందిన బొమ్మకంటి నవీన్ కుమారుడు బొమ్మకంటి రుగ్వేద్ జన్మదినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు నోట్‌బుక్స్, స్కూల్‌డ్రెస్, పెన్స్, పెన్సిల్స్ పంపిణీ చేశారు.

నిధులు మంజూరు

మెట్‌పల్లి: రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శనివారం తెలిపారు. మెట్‌పల్లిలో పోలీస్‌స్టేషన్ నుంచి వెల్లుల్ల బైపాస్ వరకు రోడ్డుకు రూ.1.5కోట్లు కేటాయించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

తపాలా ఉద్యోగులకు సన్మానం



సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

రాయికల్: లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ వైద్యుల దినోత్సవం, తపాలా ఉద్యోగుల సేవ దినోత్సవం సందర్భంగా ఉద్యోగస్తులను, వైద్యులను సన్మానించారు. డీసీ మ్యాకల రమేశ్, బత్తిని భూమయ్య, లక్ష్మీనారాయణ, అధ్యక్షుడు ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి మోసారపు శ్రీకాంత్, కోశాధికారి గంట్యాల ప్రవీణ్, సభ్యులు దివాకర్‌రెడ్డి, దాసరి గంగాధర్, నవీన్, వాసం స్వామి పాల్గొన్నారు.

వ్యాపారులకు జరిమానా

మెట్‌పల్లి: పట్టణంలోని పలు కిరాణా, పండ్లు, కూరగాయల దుకాణాల్లో శనివారం మున్సిపల్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు చోట్ల నిషేధిత ప్లాస్టిక్ కవర్లను స్వాధీనం చేసుకొని, వ్యాపారులకు రూ.3వేల జరిమానా విధించారు. తనిఖీల్లో ఇన్‌చార్జి శానిటరీ ఇన్స్‌పెక్టర్ రత్నాకర్, ముజీబ్, నిజాం షకీల్ తదితరులున్నారు.

నియామకం



మల్లికార్జున్

రాయికల్: జనసేన మండల అధ్యక్షుడిగా కాశవేని మల్లికార్జున్ నియామకమయ్యారు. ఉపాధ్యక్షులుగా సింగని నరేశ్, పొన్నం రాకేశ్, ప్రధాన కార్యదర్శి బత్తిని బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ అల్లె పవన్, ఆడెపు రాము, సెక్రటరీ కార్తీక్, శివకుమార్‌ను నియమించినట్లు నియోజకవర్గ ఇన్‌చార్జి బెక్కం జనార్దన్ తెలిపారు.

'అనాథల అరిగోస దీక్ష'

కొండగట్టు: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు మల్యాల మండల కేంద్రంలో కన్వీనర్ నలువాల సంజీవ్ ఆధ్వర్యంలో అనాథల అరిగోస దీక్ష కార్యక్రమం చేపట్టారు. మ్యాక లక్ష్మణ్, బొట్ల ప్రసాద్, వంశీ, జనగం శేఖర్, బింగి వేణు, కట్కూరి మల్లేశ్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

అట్రాసిటి కేసు నమోదు

మెట్‌పల్లి: మండలంలోని రామారావుపల్లె గ్రామంలో ఎస్సారెస్పీ స్థలం విషయంలో గత నెల 28న జెడ్పీటీసీ కాటిపెల్లి రాధ, సర్పంచ్ ఎగుర్ల లక్ష్మి వర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దీంతో జెడ్పీటీసీ వర్గానికి చెందిన నర్మద ఫిర్యాదు మేరకు సర్పంచ్ లక్ష్మితో పాటు ఆమె భర్త రమేష్, మరో నలుగురిపై.. అలాగే సర్పంచ్ వర్గానికి చెందిన రాజం ఫిర్యాదుతో జెడ్పీటీసీ రాధ, ఆమె భర్త శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకర్ రెడ్డి, మరో ఐదుగురిపై అట్రాసిటి కింద కేసులు నమోదు చేశారు.

సక్సెస్ స్టోరీ

మిర్యాల చరణ్

- రాష్ట్రస్థాయి అథ్లెట్‌గా రాణింపు
- ప్రభుత్వ ఉద్యోగం రాకపోయినా ఐస్‌క్రీం తయారీ పరిశ్రమతో గుర్తింపు
- పరిశ్రమలో పదిమందికి ఉపాధి
- ఉద్యోగ పోటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ



మిల్క్‌బెర్రీ ఐస్‌క్రీం పరిశ్రమలో చరణ్

కోరుట్లటౌన్: కోరుట్ల పట్టణానికి చెందిన మిర్యాల చరణ్ ఐస్‌క్రీం పరిశ్రమ స్థాపించి పలువురికి ఉపాధి కల్పిస్తున్నాడు. చిన్నప్పటి నుంచి గ్రౌండ్‌లో ఆటలు ఆడుతూ పరుగు పందెంలో ప్రతిభ చాటాడు. పీఈటీ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో జిల్లా, రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ క్రీడాకారుడిగా రాణించి బహుమతులు అందుకున్నాడు. క్రీడా రంగంలో రాణించిన చరణ్ పదో తరగతి పూర్తి చేశాడు. ఉన్నత చదువుల కోసం వొకేషనల్ కోర్సులో చేరినా పూర్తి చేయలేకపోయాడు. ఇంటివద్ద ఉన్న గీతా ఐస్‌క్రీంలో పనిచేస్తూ ఓపెన్ డిగ్రీ చదువులో చేరాడు. మూడేళ్ల చదువులో కొన్ని సబ్జెక్టులు మిగిలిపోవడంతో డిగ్రీ చదువు ఆగిపోయింది. అథ్లెటిక్‌గా రాణించిన చరణ్ ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. ఉద్యోగం రాలేదని బాధ పడలేదు. ఐస్‌క్రీం తయారీ విధానం, అమ్మకాల అనుభవం ఉండడంతో ఇంట్లోనే ఐస్‌క్రీం పరిశ్రమ స్థాపించి పదేళ్లుగా నడిపిస్తున్నాడు. చరణ్ తన ఐస్‌క్రీం పరిశ్రమలో 10 మందికి ఉపాధి బాట చూపారు. కొందరు పరిశ్రమలో ఐస్‌క్రీం తయారీలో పని చేస్తుండగా మరికొంతమంది అమ్మకాలు చేపడుతున్నారు.

క్వాలిటీ ఐస్‌క్రీం తయారీ ఇలా..



- ప్యూర్ మిల్క్‌ను నిర్ణీత సమయంలో వేడిచేసి, అమూల్ కంపెనీ పౌడర్, క్రీం కలిపి ఒమనైజర్ సిస్టం చేస్తారు. కంటిన్యూఫ్రీజర్ (సీఎఫ్) ద్వారా ఐస్‌క్రీం బయటకు తీస్తారు. వివిధ ఫ్లేవర్స్ బటర్ స్కాచ్, స్ట్రాబెర్రీ, వెనీలా, డ్రైఫ్రూట్స్ ఐస్‌క్రీం తయారవుతుంది. కోల్డ్‌రూంలో స్టోరేజీ చేసి, ఐస్‌క్రీం వివిధ ప్యాకింగ్‌ల ద్వారా సరఫరా చేస్తారు.

పరుగు పందెంలో..

- పోలీస్, ఇతర ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల కోసం విద్యార్థులకు ఉచితంగా పరుగు పందెంలో నైపుణ్యాలు, శిక్షణను చరణ్ తన స్నేహితుడు పెద్ద బోయిన శ్రీనివాస్‌తో కలిసి ఇస్తున్నారు. శిక్షణ పొందిన వారిలో 10 మంది ప్రభుత్వ ఉద్యోగం పొందడం గమనార్హం.



ఏఎస్పీ రెమా రాజేశ్వరి చేతులమీదుగా మెమొంటో అందుకుంటున్న చరణ్ (ఫైల్)

క్రీడారంగంలో ఉచిత శిక్షణ



క్వాలిటీ ఐస్‌క్రీం అందించేందుకు నిరంతరం కృషి చేయడం లక్ష్యంగా పని చేస్తా. యువతకు ఎల్లప్పుడూ క్రీడా రంగంలో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు సిద్ధంగా ఉంటా. ఉపాధి ఇచ్చేందుకు నావంతు సాయం అందిస్తా. ఐస్‌క్రీం పరిశ్రమపై ఆసక్తి ఉంటే అందులో కూడా శిక్షణ ఇస్తా.

– మిర్యాల చరణ్, ఐస్‌క్రీం పరిశ్రమ వ్యవస్థాపకుడు, కోరుట్ల

నిధులున్నా నిర్లక్ష్యం!



పెగడపల్లిలో లో లెవల్ కల్వర్టు

పెగడపల్లి: మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో ఆర్‌అండ్‌బీ ప్రధాన రహదారిపై ఉన్న లోలెవల్ కల్వర్టు ప్రమాదకరంగా తయారయింది. చిన్నపాటి వర్షానికే గుంతలు ఏర్పడి రాకపోకలకు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ కల్వర్టును ఆధునీకరించేందుకు మంత్రి ఈశ్వర్ చొరవతో ఇటీవల రూ.2.50 కోట్లు మంజూరయ్యాయి. ఈ మేరకు టెండర్ ప్రక్రియ పూర్తయి నెలలు దాటినా నిర్మాణ పనులు ప్రారంభించడంలో జాప్యం జరుగుతోంది. అసలే వర్షాకాలం ఆపై లోలెవల్ కల్వర్టుపై ప్రయాణించాలంటనే వాహనదారులు జంకుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టు నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌అండ్‌బీ ఏఈ ఆదిత్యను 'సాక్షి' సంప్రదించగా కల్వర్టును ఆధునీకరించేందుకు నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయిన మాట వాస్తవమేనన్నారు. త్వరలో పనులు ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.

తినుబండారాల సరఫరా నిలిపివేయాలి



నిరసన తెలుపుతున్న రాములు, బీడీ కార్మికులు

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సుతారి రాములు

కోరుట్ల: దేశాయి బీడీ కంపెనీ ద్వారా బీడీ కార్మికులకు బలవంతంగా అంటగడుతున్న తినుబండారాలను వెంటనే నిలిపివేయాలని ఏఐటీయూసీ బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి సుతారి రాములు అన్నారు. ఈ మేరకు పట్టణంలోని దేశాయి బీడీ కంపెనీ వద్ద కార్మికులతో కలిసి నిరసన చేపట్టారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ, వేలాది మంది నిరక్షరాస్యులు బీడీలు చేస్తూ ఉపాధి పొందుతున్నారని, అలాంటి నిరుపేదలకు కంపెనీకి సంబంధించిన పల్లి చిప్స్, తినుబండారాలు అంటగడుతుండటంతో ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. యాజమాన్యం వెంటనే తినుబండారాల సరఫరా నిలిపి వేయాలని లేకుంటే చర్యలు తప్పవని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ మండలాల బీడీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు సేవాభావంతో పనిచేయాలి

- ఎమ్మెల్యే సంజయ్‌కుమార్



వైద్యులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల: వైద్యులు సేవా భావంతో పనిచేయాలని, ప్రస్తుతం జగిత్యాల మెడికల్ హబ్‌గా మారిందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో నేషనల్ డాక్టర్స్‌డే సందర్భంగా మాట్లాడారు. డీఎంహెచ్‌వో శ్రీధర్, ఐఎంఏ ప్రెసిడెంట్ సురేశ్, డాక్టర్ శశికాంత్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సత్కారం

సీనియర్ సిటిజన్స్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను సత్కరించారు. హరి అశోక్‌కుమార్, జీఆర్ దేశాయి, విశ్వనాథ్ పాల్గొన్నారు. అలాగే బీసీ భవనానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి

పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోని 11, 12వ వార్డుల్లో రూ.5 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ ఆనందరావు, సమిండ్ల శ్రీను పాల్గొన్నారు. అలాగే జిల్లా కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో రూ.1.35 కోట్లతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కలెక్టర్ యాస్మిన్ బాషా, జెడ్పీచైర్‌పర్సన్ దావ వసంత, అదనపు కలెక్టర్ మకరంద్, డీఈవో జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. శనివారం రాత్రి మన వార్డు, మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా 1, 2వ వార్డుల్లో ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పర్యటించారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం



ఇబ్రహీంపట్నం: సన్మానిస్తున్న లయన్స్ సభ్యులు



ధర్మపురి: సన్మానిస్తున్న కౌన్సిలర్

కోరుట్ల: లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో శనివారం డాక్టర్స్‌డే ఘనంగా నిర్వహించారు. వైద్యులను సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు వనపర్తి చంద్రమోహన్, కార్యదర్శి కుందారపు మహేందర్, కోశాధికారి కొండబత్తిని కృష్ణప్రసాద్, జోన్ చైర్మన్ అల్లాడి శోభ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: డాక్టర్స్‌డే సందర్భంగా ఇబ్రహీంపట్నం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీజ, వైద్య సిబ్బందిని సన్మానించారు. పీహెచ్‌సీలో వైద్యులు, వైద్యసిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవలను కొనియాడారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నోముల రంజిత్‌రెడ్డి, కార్యదర్శి రాజశేఖర్, ప్రతినిధులు ఏలేటి చిన్నారెడ్డి, జేడీ సుమన్, మోహన్, బుచ్చన్న, దినేశ్, మహేశ్, రాజేందర్ పాల్గొన్నారు.

మెట్‌పల్లి: మెట్‌పల్లి పట్టణంలో నిర్వహించిన వేడుకల్లో క్లబ్ అధ్యక్షుడు దొంతుల ఆంజనేయులు, ఐఎంఏ అధ్యక్షుడు గంగసాగర్, ఆనంద్‌రెడ్డి, బండారి రాజ్‌కుమార్, ఆనంద్‌బాబు, గడ్డం రమేష్, జాకబ్ కిరణ్, శ్రీకాంతతదితరులున్నారు.

ఆర్‌ఎంపీ, పీఎంపీలకు..

ధర్మపురి: ప్రథమ చికిత్సలో ఆర్‌ఎంపీ, పీఎంపీలు చేస్తున్న సేవలపై శనివారం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ధర్మపురి పట్టణంలోని 11వ వార్డు కౌన్సిలర్ జక్కు పద్మ, రవీందర్ ఆధ్వర్యంలో మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌ఎంపీ, పీఎంపీల మండల అధ్యక్షుడు మామిడాల రవీందర్, ఆర్‌ఎంపీలు సర్దార్‌రావ్, వరప్రసాద్, బొడ్డు కిషన్, సిరికొండ అశోక్, మహేష్, మహేందర్, జనార్దన్ తదితరులున్నారు.



గోరింటాకు వేడుక

కోరుట్ల: పట్టణంలోని దుర్గాదేవి ఆలయంలో శనివారం గోరింటాకు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి చేతులకు గోరింటాకు పెట్టుకున్నారు. ఆషాఢంలో గోరింటాకు పెట్టుకోవాలని ఆయుర్వేద శాస్త్రం చెబుతుందని మహిళలు పేర్కొన్నారు.

విద్యార్థినికి సన్మానం



సన్మానిస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయులు

వెల్గటూర్: ఎండపల్లి మండలం అంబారిపేట ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న గుమ్మడి హరిణి జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశాలకు నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచి సీటు సాధించింది. ఈ సందర్భంగా శనివారం పాఠశాల ఉపాధ్యాయులు హరిణికి సన్మానం చేసి, మెమొంటో అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి బత్తుల భూమయ్య, ప్రధానోపాధ్యాయురాలు ఆకుల చారుమతి, ఉపాధ్యాయులు సత్తయ్య, శ్రీదేవి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెగడపల్లి: పెగడపల్లి ఆదర్శ మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి (హవర్లీ బేస్డ్) దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రవి శనివారం ప్రకటనలో తెలిపారు. 6 నుంచి 8 వరకు టీజీటీ తెలుగు పోస్టు ఒకటి ఖాళీ ఉందని, (అర్హత ఎంఏ తెలుగు, బీఎడ్ తెలుగు మెథడాలజీ లేదా టీఈటీ బీఏ తెలుగు), 9 నుంచి ఇంటర్ సెకండియర్ వరకు పీజీటీ తెలుగు రెండు పోస్టులు (అర్హత ఎంఏ తెలుగు, బీఎడ్ తెలుగు మెథడాలజీ), 6 నుంచి 8 వరకు టీజీటీ ఇంగ్లిష్ పోస్టు ఒకటి(అర్హత ఎంఏ ఇంగ్లిష్, బీఎడ్ ఇంగ్లిష్ మెథడాలజీ), 8 నుంచి 10వ తరగతి వరకు టీజీటీ హిందీ పోస్టులు 2 (అర్హత ఎంఏ హిందీ, హెచ్‌పీటీ లేదా బీఏ హిందీ విద్వాన్) ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో ఈనెల 5న మోడల్ స్కూల్లో ఉదయం 10 గంటలకు నిర్వహించే డెమోకు హాజరు కావాలని కోరారు.

కథలాపూర్‌లో..

కథలాపూర్: కథలాపూర్ మోడల్‌స్కూల్‌లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులకు హావర్లీ బేసిస్ సాలరీపై దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నరేశ్ శనివారం తెలిపారు. పీజీటీ (తెలుగు), టీజీటీ(గణితం, హిందీ) పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. పీజీటీ పోస్టుకు పీజీతోపాటు బీఎడ్, టీజీటీ పోస్టుకు డిగ్రీతోపాటు బీఎడ్ పూర్తి చేసి టెట్‌లో ఉత్తీర్ణులై ఉండాలన్నారు. ఈనెల 5లోగా పాఠశాలలో విద్యార్హత జిరాక్స్ పత్రాలతో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

పోచమ్మ ఆలయంలో చోరీ

కొండగట్టు: కొడిమ్యాల మండల కేంద్రం శివారులోని ఇందూర్ పోచమ్మ ఆలయంలో శుక్రవారం అర్ధరాత్రి దొంగతనం జరిగినట్లు ఎస్‌ఐ వెంకట్రావు తెలిపారు. అంతరాలయంలో అమ్మవారి విగ్రహానికి అలంకరించిన మంగళసూత్రం, ముక్కుపుడక ఎత్తుకెళ్లారని, వాటి విలువ రూ.18వేలు ఉంటుందని ఆలయ కమిటీ తెలిపింది. కాగా ఇటీవలే గ్రామస్తులు చందాలు వేసుకొని రూ.20లక్షలతో ఆలయ పునర్నిర్మాణం చేశారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు సేకరించారు. కమిటీ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బాక్సింగ్ కోచ్‌ను అభినందించిన మంత్రి



మహేందర్‌ను అభినందిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

గొల్లపల్లి: మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన జాతీయ స్థాయి సీనియర్ బాక్సింగ్ క్రీడాకారుడు పాదం మహేందర్ పంజాబ్‌లో జాతీయ క్రీడా శిక్షణ సంస్థ(నిస్)లో తెలంగాణ నుంచి అర్హత సాధించాడు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి రాత, ప్రాక్టికల్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాడు. ఈ సందర్భంగా మహేందర్‌ను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అభినందించారు. మహేందర్ దేశ రక్షణలో జవాన్‌గా ఉద్యోగం చేస్తూ మరో పక్క తనకు ఇష్టమైన బాక్సింగ్ క్రీడాకోసం గ్రామీణ ప్రాంతాల్లో ఎందరో విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో జిల్లాలో బాక్సింగ్ అకాడమీ ఏర్పాటు చేసి గ్రామీణ క్రీడాకారులను తయారు చేసి దేశ రక్షణ రంగం వైపు యువతను తయారు చేయాలని, ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి పాదం తిరుపతి, మండల ఉపాధ్యక్షుడు పాదం రమేష్ పాల్గొన్నారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాలరూరల్: జిల్లా కేంద్రంలోని 11 కేవీ లైన్ సమీపంలో చెట్లకొమ్మల తొలగింపు సందర్భంగా జగిత్యాల టౌన్-3 సెక్షన్ పరిధిలో ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఏఈ ఎండీ రహీం తెలిపారు. టౌన్-3 పరిధిలోని రామాలయం ఏరియా, ధరూర్ క్యాంప్, చర్చి ఏరియా, ఎంసీహెచ్ హాస్పిటల్, మెడికల్ కళాశాల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఇబ్రహీంపట్నంలో..

ఇబ్రహీంపట్నం: మండలంలోని గోదూర్ 132/33 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా అయ్యే లైన్‌లో చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ సతీశ్ శనివారం తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఇబ్రహీంపట్నం, వర్షకొండ, ఎర్దండి సబ్‌స్టేషన్‌లకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

4న మండలస్థాయి క్రీడాపోటీలు

మల్లాపూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో ఈ నెల 4న మండలస్థాయి క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో భీమయ్య శనివారం ప్రకటనలో తెలిపారు. క్రీడా పాఠశాల (స్పోర్ట్స్ స్కూల్) నందు 4, 5వ తరగతుల్లో ప్రవేశాల కోసం మండలస్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు వయస్సు ధ్రువీకరణ పత్రాలు, 10 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, ఆధార్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రాలతో మంగళవారం మల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు పీఈటీ రాజేశ్ (94409 95451)ను సంప్రదించాలని తెలిపారు.

వెల్గటూర్: ఉమ్మడి వెల్గటూర్ మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు 4న వెల్గటూర్ జెడ్పీ స్కూల్ ఆవరణలో నిర్వహించనున్నట్లు ఎంఈవో బత్తుల భూమయ్య తెలిపారు. పోటీలకు హాజరయ్యే విద్యార్థులు ధ్రువీకరణ పత్రాలతో 4న ఉదయం 9.30 గంటలకు హాజరుకావాలని పేర్కొన్నారు. సందేహాల నివృత్తికి వెల్గటూర్ పీడీ బూట్ల రాజమల్లయ్య (94414 31287), ఆదర్శ పాఠశాల పీఈటీ కొప్పుల గంగాధర్ (73062 24589)ను సంప్రదించాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచినవారిలో ఒక్కో తరగతి నుంచి 10 మంది చొప్పున బాలురు, బాలికలను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

ధర్మపురి: ధర్మపురిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 4న మండలస్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలను నిర్వహించనున్నట్లు ఎంఈవో బత్తుల భూమయ్య తెలిపారు. విద్యార్థులు ధ్రువీకరణ పత్రాలతో ఉదయం 9.30 గంటలకు హాజరుకావాలని పేర్కొన్నారు.

3న కథలాపూర్‌లో..

కథలాపూర్: క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఈనెల 3న కథలాపూర్ మండలకేంద్రంలో ఎంపిక ఉంటుందని ఎంఈవో ఆనందరావు తెలిపారు. విద్యార్థులు విద్యార్హత పత్రాలతో ఈనెల 3న ఉదయం 10 గంటలకు కథలాపూర్‌లోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో హాజరుకావాలన్నారు.

పీఏసీఎస్ ఆధ్వర్యంలో బీమా చెక్కు అందజేత

గొల్లపల్లి: గొల్లపల్లి పీఏసీఎస్ సభ్యుడు బుర్ర శ్రీనివాస్ 6 నెలల క్రితం మృతి చెందాడు. ఈనేపథ్యంలో మృతుడి భార్య జమునకు మంజూరైన రూ.లక్ష విలువగల చెక్కును పీఏసీఎస్ చైర్మన్, జిల్లా పీఏసీఎస్ చైర్మన్ల ఫోరం అధ్యక్షుడు సుంకుసాని రాజసుమన్‌రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సుధాకర్‌రావు, జెడ్పీటీసీ జలేందర్, పార్టీ మండల అధ్యక్షుడు బొల్ల రమేష్, డైరెక్టర్లు కచ్చు కొమురయ్య, సిబ్బంది పాల్గొన్నారు.